క్లుప్తంగా

నూతన కార్యవర్గం ఎన్నిక

ఆదిలాబాద్‌టౌన్: ఆర్యవైశ్య రిటైర్డ్ ఎంప్లాయీస్ డెవలప్‌మెంట్ అండ్ నూతన కార్యవర్గాన్ని పట్టణంలో ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా చంద్రకాంత్, ప్రధాన కార్యదర్శిగా రాజేశ్వర్, కోశాధికారిగా వినోద్‌కుమార్, అసోసియేట్ అధ్యక్షుడిగా విలాస్, ఉపాధ్యక్షులుగా గజానంద్, శేషగిరిరావు, సంజయ్‌కుమార్, రాఘవులు, చంద్రశేఖర్, కార్యనిర్వాహక కార్యదర్శిగా హన్మాండ్లు, సంయుక్త కార్యదర్శిగా రాజలక్ష్మణ్, నందకిశోర్, సతీశ్‌కుమార్, ప్రకాశ్, సాంబశివ్, ప్రమోద్, కార్యనిర్వాహక సభ్యులుగా రాజ్‌కుమార్, రామకృష్ణ, జగన్నాథం, విజయ్‌కుమార్, సంజయ్‌కుమార్, సలహాదారుగా విశ్వంబర్, దయాకర్, వామన్, సురేష్, గుణవంత్ రావు ఎన్నికయ్యారు. అనంతరం ఎన్నికైన నూతన సభ్యులతో ఆదివారం ప్రమాణస్వీకారం చేయించారు.

గంజాయి పట్టివేత



పట్టుకున్న ఎక్సైజ్ పోలీసులు

బోథ్: మండలంలోని ఘన్‌పూర్ చెక్‌పోస్టు వద్ద గంజాయిని ఆదివారం పట్టుకున్నట్లు ఎక్సైజ్ ఎస్సై లోకానంద్ తెలిపారు. చెక్‌పోస్టు వద్ద తనిఖీ చేపట్టగా బజార్‌హత్నూర్ మండలం భూతాయి గ్రామానికి చెందిన ముర్కటి నారాయణ బైక్‌పై మహారాష్ట్ర నుంచి 51 గంజాయి ప్యాకెట్లు తీసుకువస్తుండగా పట్టుకున్నట్లు పేర్కొన్నారు. వీటి విలువ రూ.10 వేల వరకు ఉంటుందని అన్నారు. నారాయణను అదుపులో తీసుకున్నట్లు పేర్కొన్నారు. ఎక్సైజ్ కానిస్టేబుల్ నమేశ్, పోలీస్ కానిస్టేబుల్ విఠల్, కానిస్టేబుల్ రామ్మూర్తి, తదితరులు ఉన్నారు.

మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో నిరసన

ఎదులాపురం: గాజా భూభాగంపై ఇజ్రాయెల్ దాడులను వెంటనే ఆపాలని డిమాండ్ చేస్తూ జాతీయ మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ఆదివారం నిరసన చేపట్టారు. జిల్లాకేంద్రంలో కరత్రాలు ప్రదర్శిస్తూ నిరసన వ్యక్తం చేశారు. సమాఖ్య రాష్ట్ర సహాయ కార్యదర్శి నళినిరెడ్డి, జిల్లా కార్యదర్శి అమీనా, సభ్యులు తార, లక్ష్మి, సునీత తదితరులు ఉన్నారు.

తల్లి ప్రేమకు నిర్వచనమేల..!?



గుడిహత్నూర్: మండల కేంద్రంలో ఆదివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ కుక్కపిల్ల చనిపోయింది. ఉట్నూర్ ఎక్స్‌రోడ్డు వద్ద గల దాబా వద్ద తన కూనతో ఓ తల్లి కుక్క వెళ్తోంది. ఆ సమయంలో వాహనం ఢీకొని కుక్కపిల్ల మృతి చెందింది. ఆ తల్లి మాత్రం దాన్ని కాపాడుకోవడానికి చేసిన ప్రయత్నాలను స్థానికులను ఆలోచింపజేసింది. తల్లి ప్రేమకు నిర్వచనం అంటూ ఉంటుందా? అనే ఆలోచనను రేకెత్తించింది.

కంప్యూటర్ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

కైలాస్‌నగర్: మైనార్టీ విద్యార్థులు కంప్యూటర్ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని ఆదిలాబాద్ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడు యూనీస్ అక్బాని కోరారు. ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత కంప్యూటర్ శిక్షణ కేంద్రాన్ని ఆదివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ రాష్ట్రపతి, దివంగత అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం ఆనందంగా ఉందని తెలిపారు. శిక్షణ కోసం 15 కంప్యూటర్లు అందించిన మహ్మద్ డానియల్‌ను సన్మానించారు. ప్రతీరోజు సాయంత్రం 4:30 నుంచి 6:30 గంటల వరకు శిక్షణ ఉంటుందన్నారు. జమాతే ఉల్మా హింద్ అధ్యక్షుడు మౌలానా అబూబాకార్, అస్లాం మౌలానా ఆజాం, ఖైరాత్ అలీ, తన్వర్, పారిక్ అమన్ చారిటబుల్ ట్రస్టు చైర్మన్ అర్పత్, ఆదిలాబాద్ చారిటబుల్ ట్రస్టు కార్యదర్శి యాకూబ్, ఉపాధ్యక్షుడు కె.పార్థసారిధి పాల్గొన్నారు.

అన్నదానం



అన్నం వడ్డిస్తున్న సంఘం సభ్యులు

ఆదిలాబాద్‌టౌన్: సంగెం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జిల్లాకేంద్రంలోని పరిసర ప్రాంతాల్లో ఆదివారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. దివ్యాంగుల రాష్ట్ర ఉపాధ్యక్షుడు చిలుకూరి మహేందర్‌రెడ్డి పాల్గొని పేదలకు అన్నం వడ్డించారు. నిర్వాహకులు సుధీర్‌కుమార్ సంగెం, సలీమ్, సుభాష్, రాజయ్య, శేఖర్, హరికిరణ్, లఖన్ తదితరులు పాల్గొన్నారు.



జైనథ్‌లో..



నార్నూర్‌లోని గాంధీ చౌక్ వద్ద..



బేలలో..



తాంసిలో..



తలమడుగులో..



నేరడిగొండలో..



బజార్‌హత్నూర్‌లో..



నృత్యం చేస్తున్న మున్సిపల్ చైర్మన్, పార్టీ నాయకులు

బీఆర్ఎస్ సంబురాలు

సీఎం కేసీఆర్ బీఆర్ఎస్ మేనిఫెస్టో ప్రకటించడం, ఆదిలాబాద్, బోథ్, ఆసిఫాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థులుగా జోగు రామన్న, అనిల్ జాదవ్, కోవ లక్ష్మి బీఫారాలు అందుకోవడంపై జిల్లావ్యాప్తంగా ఆ పార్టీ శ్రేణులు ఆదివారం సంబురాలు జరుపుకున్నారు. టపాసులు పేల్చి స్వీట్లు పంపిణీ చేశారు. – సాక్షి నెట్‌వర్క్

- సీఎం కేసీఆర్, బీఆర్ఎస్ పార్టీ పేదలకు అండగా ఉంటుందని డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయం ఎదుట జరిగిన సంబరాల్లో మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్, వైస్ చైర్మన్ జహీర్ రంజాని ఆయన పాల్గొన్నారు.
- జైనథ్ మండలంలోని భోరజ్ ఎక్స్‌రోడ్ వద్ద జరిగిన సంబరాల్లో పార్టీ మండల అధ్యక్షుడు తుమ్మల వెంకట్ రెడ్డి, ఎంపీపీ మార్శెట్టి గోవర్ధన్, జైనథ్ ఏఎంసీ వైస్ చైర్మెన్ వేణు గోపాల్, సర్పంచుల సంఘం అధ్యక్షుడు మద్దుల ఊషన్న పాల్గొన్నారు.
- నార్నూర్‌లోని గాంధీ చౌక్ వద్ద జరిగిన సంబురాల్లో పార్టీ సీనియర్ నాయకుడు బానోత్ గజానంద్‌నాయక్, పీఏసీఎస్ చైర్మన్ అడే సురేశ్, బీఆర్ఎస్ విద్యార్థి విభాగం అధ్యక్షుడు మహేందర్, పట్టణ అధ్యక్షుడు ఫెరోజ్‌ఖాన్, పాల్గొన్నారు.
- తాంసి, భీంపూర్ మండలాల్లో జరిగిన సంబరాల్లో జెడ్పీటీసీలు రాజు, సుధాకర్, మండల కన్వీనర్ అరుణ్, రైతుబంధు సమితి మండల అధ్యక్షుడు గోవర్ధన్ ఉన్నారు.
- బేలలోని జాతీయ రహదారిపై టపాసులు పేల్చి, మిఠాయిలు తినిపించుకున్నారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రావుత్ మనోహర్, మండల కోఆప్షన్ సభ్యుడు తన్వీర్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.
- తలమడుగులో నాయకులు టపాసులు పేల్చారు. నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, వెంకటేశ్, అబ్దుల్లా కిరణ్‌కుమార్, చంటి, పోచన్న పాల్గొన్నారు.
- నేరడిగొండలో బాణసంచాలు పేల్చి మిఠాయిలు తినిపించుకున్నారు. ఎంపీపీ రాథోడ్ సజన్, బీఆర్ఎస్ మండల కన్వీనర్ శివారెడ్డి ఉన్నారు.
- బజార్‌హత్నూర్ మండల కేంద్రంలో నాయకులు మిఠాయిలు పంపిణీ చేశారు.
- గుడిహత్నూర్ బస్టాండ్ కూడలి వద్ద జరిగిన సంబురాల్లో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కరాడ్ బ్రహ్మానంద్, నాయకులు గజానంద్ గిత్తే, వెంకట్‌రావ్ కరాడ్ తదితరులు పాల్గొన్నారు.
- ఇచ్చోడలో అంబేద్కర్ చౌక్ వద్ద సంబురాల్లో బీఆర్ఎస్ నాయకులు కృష్ణారెడ్డి, ప్రీతంరెడ్డి, మోహరాజ్ అహ్మద్, కృష్ణకుమార్ పాల్గొన్నారు.
- బోథ్‌లో ఎంపీపీ తుల శ్రీనివాస్, నాయకులు టపాసులు కాల్చారు. మండల కన్వీనర్ నారాయణ రెడ్డి, సర్పంచుల సంఘం అధ్యక్షులు శ్రీధర్‌రెడ్డి, పట్టణ అధ్యక్షులు ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.
- సిరికొండలో నాయకులు సంబరాలు జరుపుకున్నారు. పెంటన్న, ఎక్బాల్, బిక్కు నాయక్, మల్లారెడ్డి, నర్సయ్య, రాజన్న, సునీల్ ఉన్నారు.



బోథ్ మండల కేంద్రంలో..



గుడిహత్నూర్‌లో..



ఇచ్చోడలో..

ఎట్టకేలకు తాత్కాలిక వంతెన



కొట్టుకుపోయిన వంతెన పైభాగం

- జోగు ఫౌండేషన్ ఆధ్వర్యంలో తరోడ వద్ద నిర్మాణం
- కొంత భాగం కొట్టుకుపోవడంతో బంద్
- మరమ్మతు తర్వాత ఆదివారం నుంచి పునఃప్రారంభం

జైనథ్: తరోడ వద్ద 353–బి జాతీయ రహదారిపై ఉన్న పాత బ్రిడ్జి ఈ ఏడాది ఫిబ్రవరిలో కుంగిపోయినప్పటి నుంచి జైనథ్, బేల మండలవాసులకు ప్రయాణ కష్టాలు తప్పడం లేదు. బ్రిడ్జి కింద నుంచి తాత్కాలిక వంతెన ఏర్పాటు చేసినప్పటికీ, వర్షాకాలం తరోడ వాగులో వరదల కారణంగా తాత్కాలిక వంతెన పూర్తిగా కొట్టుకుపోయింది. అయితే జోగు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇటీవలే తాత్కాలిక వంతెన పూర్తి చేశారు. దీంతో ఎట్టకేలకు రాకపోకలు ప్రారంభమయ్యాయి.

శుక్రవారం నుంచే ప్రారంభం..

వాస్తవంగా జోగు ఫౌండేషన్ ఆధ్వర్యంలో తరోడ వాగుపై నిర్మించిన తాత్కాలిక వంతెన గుండా రాకపోకలను శుక్రవారం నుంచే ప్రారంభమయ్యాయి. అయితే శనివారం ఈ తాత్కాలిక వంతెన పైభాగంలో కొంతమేర మట్టి కొట్టుకుపోవడంతో కింద వేసిన పైప్‌లు బయటకు తేలాయి. దీంతో అప్రమత్తమైన అధికారులు తాత్కాలిక వంతెన గుండా రాకపోకలు నిలిపివేసి మరమ్మతు చేపట్టారు. దీంతో ఆదివారం నుంచి రాకపోకలు పూర్తిస్థాయిలో ప్రారంభమయ్యాయి.

తాత్కాలిక వంతెన సురక్షితమేనా!?

తాత్కాలిక వంతెన నిర్మించిన రెండవ రోజే పైభాగంలోని మట్టి కొంత మేర కొట్టుకుపోవడంతో అసలు అది సురక్షితమేనా అని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. వాగులో నీటి ప్రవాహం ఎక్కువగా ఉండటంతో అనుకోని ఏదైన ఘటన జరిగితే ఎలా అని జంకుతున్నారు. అధికారులు వంతెన వద్ద రక్షణ చర్యలు తీసుకోవాలని వేడుకుంటున్నారు.

అధికారంలోకి వస్తే గ్యారెంటీ పథకాలు



కరపత్రాలు అందిస్తున్న వెడ్మ బొజ్జుపటేల్

ఇంద్రవెల్లి: కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఆరు గ్యారెంటీ పథకాలు అమలు చేస్తామని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెడ్మబొజ్జు పటేల్ అన్నారు. మండలంలోని ముత్నూర్ గ్రామంలో ఆదివారం ×గడపగడపకూ కాంగ్రెస్×కార్యక్రమం నిర్వహించారు. పార్టీ ప్రకటించిన మేనిఫెస్టో, ఆరు గ్యారెంటీ పథకాలకు సంబంధించిన కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పేదల పక్షపాతి అని అన్నారు. పార్టీ మండల అధ్యక్షుడు ముఖాడే ఉత్తం, పట్టణ అధ్యక్షుడు ఎండీ జహీర్, జిల్లా నాయకుడు జితేందర్, మాజీ సర్పంచ్ మెస్రం నాగనాథ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సోమాసే వెంకటరావు పాల్గొన్నారు.

గడప గడపకూ కాంగ్రెస్

ఉట్నూర్‌రూరల్: మండల కేంద్రంలో గడప గడపకూ కాంగ్రెస్ కార్యక్రమం నిర్వహించారు. ఆరు గ్యారెంటీలతోపాటు మేనిఫెస్టోను మండల అధ్యక్షుడు ఖయ్యూం ప్రజలకు వివరించారు. నాయకులు లాజర్, రాజేశ్వర్, మహేందర్, మోబీన్, హైమద్ ఉన్నారు.

సంక్షిప్తంగా

జాతీయ చేతుల శుభ్రత దినోత్సవం



నేరడిగొండ: జాతీయ చేతుల శుభ్రత దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం మండలంలోని పట్‌పటితండ గ్రామంలో చేతుల శుభ్రతపై అవగాహన కల్పించారు. పరిసరాల శుభ్రత గురించి జిల్లా కోఆర్డినేటర్ జాదవ్ చంపత్ కుమార్ వివరించారు.

'ప్రేమ విఫలంగా చిత్రీకరించడం సిగ్గుచేటు'

ఎదులాపురం: గ్రూప్–1 రెండుసార్లు విఫలమవడంతోనే ప్రవళిక ఆత్మహత్య చేసుకుందని ప్రగతిశీల యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆత్రం వినోద్ అన్నారు. జిల్లా కేంద్రంలోని కుమ్రం భీమ్ భవనంలో ఆదివారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పరీక్ష రెండు సార్లు రద్దు కావడం, మళ్లీ నిర్వహించాలని కోర్టు సూచించడం, పరీక్షలు వాయిదాల మీద వాయిదాలు పడడంతో ఆమె మనస్తాపానికి గురై ఆత్మహత్య చేసుకుందన్నారు. దాన్ని పోలీసులు ప్రేమ విఫల ఆత్మహత్యగా చిత్రీకరించడం సిగ్గు చేటన్నారు.

కొత్తపల్లెలో ఉచిత వైద్య శిబిరం

బోథ్: మండలంలోని కొత్తపల్లెలో నిర్మల్‌లోని సుజాత ఆసుపత్రి ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. వైద్యులు వరుణ్ కుమార్, సుజనిత పలువురికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఉప సర్పంచ్ మడావి జ్యోతి, పటేల్ కనక గంగారాం, కనక అమ్రుత్ రావ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ భీంరావ్, మడావి మారుతి, నాగోరావ్ గ్రామస్తులు పాల్గొన్నారు.

అందరూ సుఖసంతోషలతో ఉండాలి

నేరడిగొండ: ప్రజలందరు సుఖసంతోషాలతో ఉండాలని బీఆర్ఎస్ బోథ్ ఎమ్మెల్యే అభ్యర్థి అనిల్ జాదవ్ అన్నారు. రాజురా గ్రామంలోని జగదాంబ దేవి సేవలాల్ మహారాజ్ ఆలయంలో ఆదివారం కుటుంబ సమేతంగా అమ్మవారిని దర్శించుకున్నారు. అలాగే దేవి నవరాత్రి సందర్భంగా పూజలు చేశారు.

జోగు రామన్న గెలుపు కోసం కృషిచేయాలి

ఆదిలాబాద్‌టౌన్: బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి జోగు రామన్న గెలుపు కోసం నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని విద్యానగర్ కాలనీ వార్డు ఇన్‌చార్జి ఇజ్జగిరి అశోక్ అన్నారు. ఆదివారం స్థానికంగా నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సీఎం కేసీఆర్ విడుదల చేసిన బీఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టోతో ఏవిధంగా ప్రజల్లోకి వెళ్లాలనే అంశంపై చర్చించారు. నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నేడు బీఆర్ఎస్ సమావేశం

నేరడిగొండ: మండలంలోని సూర్యగార్డెన్‌లో సోమవారం బీఆర్ఎస్ సమావేశం నిర్వహించనున్నట్లు పార్టీ మండల కన్వీనర్ అల్లూరి శివారెడ్డి, ఎంపీపీ రాథోడ్ సజన్ ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 11.30 గంటలకు ప్రారంభమయ్యే సమావేశానికి గ్రామాల నాయకులు, కార్యకర్తలు హాజరు కావాలని సూచించారు.

'కాంగ్రెస్ మేనిఫెస్టోను కాపీ కొట్టారు'

బోథ్: కాంగ్రెస్ మేనిఫెస్టోను బీఆర్ఎస్ కాపీ కొట్టారని పార్టీ నాయకులు అన్నారు. మండల కేంద్రంలో ఆదివారం నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. కాంగ్రెస్ ప్రకటించిన హామీలు, డిక్లరేషన్‌లు, ఆరు గ్యారెంటీ స్కీమ్‌లను కాపీ కొట్టి సీఎం కేసీఆర్.. బీఆర్ఎస్ తమ మేనిఫెస్టోగా ప్రకటించడం సిగ్గుచేటన్నారు. సమావేశంలో జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి, నాయకులు మహమ్మద్, గంగాధర్, సూర్యప్రకాశ్‌రెడ్డి, విలాస్‌రెడ్డి, బొడ్డు గంగారెడ్డి, రాజశేఖర్, పడిగెల భోజన్న, మైనార్టీ సెల్ పట్టణ అధ్యక్షులు అబ్దుల్ హసీబ్, అబూద్ తదితరులు పాల్గొన్నారు.





ఆదిలాబాద్‌లో అమ్మవారికి మంగళహారతినిస్తున్న మహిళలు, అమ్మవారిని తరలిస్తున్న భక్తులు

శరన్నవరాత్రోత్సవాలు షురూ

ఆదిలాబాద్/నేరడిగొండ/ఇంద్రవెల్లి: జిల్లా వ్యాప్తంగా దేవీశరన్నవరాత్రోత్సవాలు ఆదివారం ప్రారంభమయ్యాయి. వివిధ మండపాల వద్ద డీజే చప్పుళ్లు, బ్యాండ్ మేళాల మధ్య దుర్గామాత విగ్రహాలను ప్రతిష్ఠించారు. భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా దుర్గాదేవి రోజుకో రూపంలో అమ్మవారు దర్శనమివ్వనున్నారు.



నేరడిగొండలో..

'ఆదివాసీల మేనిఫెస్టో ప్రకటించాలి'

ఆదిలాబాద్‌రూరల్: రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న దృష్ట్యా ఆయా పార్టీలు ఆదివాసీల సంక్షేమానికి సంబంధించి మేనిఫెస్టో ప్రకటించాలని ఆదివాసీ భారత్ మహా సభ నాయకులు డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని పిట్టల్‌వాడలో ఆదివారం నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో వారు మాట్లాడారు. గత కొన్నేళ్లుగా రాష్ట్రాన్ని, దేశాన్ని పరిపాలిస్తున్న పార్టీలు ఆదివాసీల సంక్షేమానికి ఏం చేశారో శ్వేతపత్రం విడుదల చేయాలన్నారు. ఆదివాసీల సంక్షేమానికి మేనిఫెస్టో ప్రకటించకపోతే స్వతంత్రంగా పోటీ చేస్తామన్నారు. ఏబీఎం నాయకులు గేడం దీపక్, గోడం జనార్ధన్, వెట్టి దేవిదాస్, ఇస్రూ పటేల్, టేకం జ్ఞానేశ్వర్, సుభాష్, సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

బతుకమ్మ సంబరాలు



బతుకమ్మలతో యువతులు, మహిళలు



బజార్‌హత్నూర్‌లో..

ఆదిలాబాద్‌టౌన్: పట్టణంలోని సాయివైకుంఠ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎంబ్రాయిడరీ, టైలరింగ్ శిక్షణ కేంద్రంలో మహిళలు, యువతులు ఆదివారం బతుకమ్మ వేడుకలను నిర్వహించారు. ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ రవికిరణ్ యాదవ్, ట్రస్ట్ మేనేజర్ రవి, శ్రీనివాస్, మహేందర్, రామన్న, ఆశన్న, పూజ రాథోడ్, ఒరగంటి వీణ, పెండూర్ లక్ష్మి పాల్గొన్నారు.

బజార్‌హత్నూర్: మండల కేంద్రంలో మహిళలు యువతులు, రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి ఆడిపాడారు. దాండియ నృత్యాలతో సందడి చేశారు. సర్పంచ్ పరచ లావణ్య, ఎంపీటీసీ లక్కం తిరుమల పాల్గొన్నారు.

ముమ్మర తనిఖీలు



తనిఖీ చేస్తున్న ఫ్లయింగ్ స్క్వాడ్ టీం సభ్యులు



రికార్డులు పరిశీలిస్తున్న ఫ్లయింగ్ స్క్వాడ్ రాధ

నార్నూర్: ఎన్నికల నిబంధనలు అమల్లోకి రావడంతో నార్నూర్, గాదిగూడ మండలాల్లో ఎన్నికల ఫ్లయింగ్ స్కాడ్ టీంల బృందాలు తనిఖీలు ముమ్మరం చేశాయి. ఫ్లయింగ్ స్క్వాడ్ టీం సభ్యుడు అమృతలాల్ ఆధ్వర్యంలో ఆదివారం నార్నూర్ మండలం హస్నాపూర్ చౌరస్తా, తాడిహత్నూర్, మాన్కాపూర్, నార్నూర్‌లో వాహనాలు తనిఖీ చేశారు. ఆర్టీసీ బస్సులను ఆపి వస్తువులు, బ్యాగులను పరిశీలించారు. గాదిగూడ మండలంలోని మేడిగూడ మహారాష్ట్ర సరిహద్దు వద్ద ప్రత్యేకంగా చెక్‌పోస్టు ఏర్పాటు చేశారు. లోకారి–కే చౌరస్తా వద్ద వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. తనిఖీ టీం సభ్యులు జంగు, సతీశ్ ఉన్నారు.

నేరడిగొండ: ఎన్నికల నియామవళిని పటిష్టంగా అమలుచేసి ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా చూస్తామని ఎన్నికల ఫ్లయింగ్ స్క్వాడ్ రాథోడ్ రాధ అన్నారు. ఆదివారం ఇస్పూర్ చెక్‌పోస్ట్ వద్ద వాహనాల తనిఖీ తీరును అధికారుల ద్వారా అడిగి తెలుసుకున్నారు. ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు. ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా చూడాలని పేర్కొన్నారు. ఎవరైన అక్రమంగా డబ్బులు, మద్యం తరలిస్తే వారిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

బీజేపీ చెన్నూర్ టికెట్ యేసయ్యకి ఇవ్వాలి



మాట్లాడుతున్న గంగేశ్

ఉట్నూర్‌రూరల్: బీజేపీ చెన్నూర్ ఎమ్మెల్యే టికెట్ నేతకాని యువకుడు జాడి యేసయ్యకు ఇవ్వాలని నేతకాని రిజర్వేషన్ పోరాటసమితి రాష్ట్ర అధ్యక్షుడు కొత్తపల్లి గంగేశ్, జిల్లా అధ్యక్షుడు జాడి కేశవ్ డిమాండ్ చేశారు. స్థానిక ప్రెస్‌భవన్‌లో ఆదివారం వారు విలేకరులతో మాట్లాడారు. చెన్నూర్ నియోజకవర్గంలో ఎస్సీ నేతకానిల జనాభా 20 వేలకుపైగా ఉన్నారని తెలిపారు. ఆ నియోజకవర్గంలో గెలుపోటములకు నేతకానిల ఓటర్లే కీలకమన్నారు. జాడి యేసయ్య గతంలో ఆయన నియోజకవర్గంలో జైపూర్ ఎంపీపీగా పనిచేశారన్నారు. బీజేపీ అధిష్ఠానం స్పందించి ఆయనకు టికెట్ ఇస్తే గెలుపొందుతారని పేర్కొన్నారు. సమావేశంలో సంఘ నాయకులు ప్రభాకర్, లింగమూర్తి ఉన్నారు.

బీఆర్ఎస్ ప్రచారం

బోథ్: మండల కేంద్రంలో ఆదివారం బీఆర్ఎస్ ఇంటింటా ప్రచారం నిర్వహించారు. జెడ్పీటీసీ సంధ్యారాణితో పాటు మండల కన్వీనర్ నారాయణ రెడ్డి, నాయకులు ఇంటింటికి తిరుగుతూ బీఆర్ఎస్‌కు ఓటేయాలని కోరారు. పార్టీ ప్రధాన కార్యదర్శి ఎలుక రాజు, మాజీ ఎంపీటీసీ రాయల్, ఆత్మ చైర్మన్ మల్లెపూల సుభాష్, రమణ, నరేందర్, ప్రవీణ్, బుచ్చన్న, రవీందర్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

అనిల్ జాదవ్‌ను గెలిపించాలి

తాంసి: రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి అనిల్‌జాదవ్‌కు ఓటు వేసి గెలిపించాలని భీంపూర్ జెడ్పీటీసీ సుధాకర్ కోరారు. భీంపూర్ మండల కేంద్రంలో ఆదివారం మండల నాయకులతో కలిసి ప్రచారం నిర్వహించారు.